క్లుప్తంగా

క్రీడా దుస్తుల పంపిణీ



ఊట్కూరు: మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాలలో గ్రామస్తులు రిటైర్డ్ ఎంఈఓ దూది బసవరాజు క్రీడాకారులు 50 మందికి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ ఎల్లగౌడ్ పాఠశాలకు డ్రమ్స్ అందించారు. దాతలకు పాఠశాల తరుపున శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం అనురాధ, మాజీ సర్పంచ్ సూరయ్యగౌడ్, పీడీ మౌలాలి, ఉపాధ్యాయులు ప్రభావతి, వెంకటేష్, వినయ్‌వర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో పంట రుణాలు

కోస్గి: స్థానిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో పంటరుణాలు అవసరమైన రైతులకు రుణాలు అందజేస్తామని, కొత్తగా భూమి పాస్‌పుస్తకాలు పొంది ఇతర బ్యాంక్‌లో ఎలాంటి పంట రుణాలు తీసుకుని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పంట రుణాలతోపాటు అవసరమైన రైతులకు మార్టిగేజ్ లోన్‌లు సైతం ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ నిబంధల మేరకు రుణాలు అందజేస్తామని, కావాల్సిన రైతులు పీఏసీఎస్‌లో సంప్రదించాలన్నారు.

ఎస్ఐకి సన్మానం



ఊట్కూరు: మండలంలోని నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ కృష్ణంరాజును మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జి. హన్మంతు, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు

మద్దూరు: ఈ నెల 17నుంచి అక్టోబర్ 2వరకు ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ నర్సింహారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15రోజుల పాటు గ్రామాల్లో స్వచ్ఛతపై నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పంచాయతీ సిబ్బంది, ప్రత్యేకాధికారులు పాల్గొని ప్రజలకు కార్యక్రమాలపై అవగాహ కల్పించాలని సూచించారు.

ఘనంగా ప్రధాని జన్మదినం

నారాయణపేట: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని అనంత సేన స్వామి ఆలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు, అర్చన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఆ భగంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, పగడాకుల శ్రీనివాసులు, రఘురామయ్య గౌడ్, రఘువీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటుపై హర్షం

నర్వ: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాంపూర్‌లోని విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నూతన స్తంభాలను ఏర్పాటుచేసి కాలనీలో మెరుగైన విద్యుత్ సరఫరాను అందించే పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. వెంటనే పనులు త్వరితగతిన పూర్తిచేసి కాలనీవాసులకు నిరంతర విద్యుత్‌సరఫరాను పునరుద్ధరించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈమేరకు.. నాయకులు నాగన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, గౌస్‌మియా, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉచితంగా కుల, ఆదాయ ధ్రువ పత్రాలు

మాగనూర్: మండల పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న మాల, మాదిగ కులాల విద్యార్థులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉచితంగా కుల, ఆదాయ ధ్రువ పత్రాలను అందజేసినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూర్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. మంగళవారం మండలంలోని కత్తేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా కిషోర బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని, గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, పండ్లు, మాంసకృత్తులు ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, అరుణ, శారద, మణెమ్మ, బాలీశ్వరమ్మ, షార్‌క్రిస్టల్, భాగ్య, సరోజ, రమాదేవి, ఆశమ్మ, సూర్యకళ, నర్సూబాయి, లలిత, అంజమ్మ, జయలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో



నారాయణపేట బాజాపూర్ జెడ్పీస్కూల్‌లో

మహనీయుల స్ఫూర్తితో..



పేటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట: జిల్లా పరిషత్, మత్స్యశాఖ కార్యాలయాల్లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక సీవీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, పౌర సమాచార, సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో డీపీఆర్‌ఓ ఎంఏ రషీద్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్‌కుమార్, నర్సింహానాయుడు పాల్గొన్నారు.

● తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ వంటి మహనీయుల పోరాటం మరవలేనిదన్నారు. నిజాం ప్రాంతాన్ని భారత్‌లో కలపడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని గుర్తుచేశారు. చరిత్రను మరవకూడదని అన్నారు. జిల్లా పోలీసు పనితీరు బాగుందని.. అదే ఉత్సాహంతో మరింత మెరుగ్గా పనిచేయాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. డీఎస్పీ ఎన్.లింగయ్య, మహేష్, సీఐ రాంలాల్, నర్సింహ, శివశంకర్ పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : విద్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈఓ కార్యాలయం వద్ద డీఈఓ ఎండీ అబ్దుల్‌ఘని, జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయం వద్ద డీవైఎస్‌ఓ వెంకటేష్‌శెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా సీఎస్ఆర్ డిగ్రీ కళాశాలవద్ద ప్రిన్సిపాల్ మెర్సీవసంత, ప్రభుత్వ పాఠశాల వద్ద జీహెచ్ఎంలు, ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్స్ త్రివర్ణపతాకాన్ని ఎగరవేశారు.

మక్తల్: ప్రజాపాలనా కార్యక్రమంలో భాగంగా మండల్లాలోని ఆయా గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ చంద్రశేఖర్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ప్రభుత్వ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మురళిచారి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సతీష్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రమేష్.జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ సతీస్‌కుమార్, చంద్రకాంత్‌గౌడ్, రాజుల ఆశిరెడ్డి, నీలప్ప, డాక్టర్ శ్రీరాం, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ పంచాయతీలోని టైరోడ్డులో సమీపంలోని తెలుగుతల్లి విగ్రహానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం ప్రజాపాలనలో భాగంగా పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నర్వ: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండలంలో మువ్వన్నెల జెండాల రెపరెపలాడాయి. ఈ మేరకు.. మండల పరిషత్ వద్ద ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మల్లారెడ్డి, ఏపీసీఎస్ వద్ద చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కురుమయ్య, సబ్‌స్టేషన్ వద్ద ఏఈ రాజేందర్‌గౌడ్, స్థానిక జెడ్పీహెచ్ఎస్ వద్ద జీహెచ్ఎం రామకృష్ణ, కస్తుర్బా వద్ద ప్రిన్సిపల్ శిరీష మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు.

కృష్ణా: ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జానయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ధన్వాడ: ప్రదిపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మాగనూర్: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయం, కళాశాల, ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ వసతి గృహలవద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఏఓ సుదర్శన్‌గౌడ్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ అశోక్‌బాబు, పాఠశాల వద్ద హెచ్ఎంలు రాజీరెడ్డి, కేజీబీవీ వద్ద ఎస్‌ఓ రాధిక జాతీయ జెండాను ఎగుర వేశారు.

ఊట్కూరు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవి, గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి ఉమాపతి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ గణేష్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

దామరగిద్ద: మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఈదప్ప, అధికారులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయలతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సం నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ కార్యాలయలలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీల్, ఎంపీడీఓ కొండన్న, సిబ్బంది తతదితరులు పాల్గొన్నారు.



పేటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూరు: సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని మండలాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారులు వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు.. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మొదట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాంలాల్, ఆవిష్కరించగా ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ నర్సింహ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నర్సింహారెడ్డి జెండావిష్కరణ చేశారు. అలాగే కొత్తపల్లి మండలం కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో అనిల్‌కుమార్ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మాగనూర్: సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ ప్రధాని మోదీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారాయణ, మాజీ ఎంపీపీ శ్యామలమ్మ, కనకరాజ్, అశోక్‌గౌడ్, జయనందరెడ్డి, తిమ్మప్ప, సుమన్, విరేష్, భీంరాజ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఊట్కూరులో..



మక్తల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద



నారాయణపేటలో..



కృష్ణాలో..

మొక్కలు నాటి సంరక్షించాలి



మాగనూర్: మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి ఈశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆయన ఎంపీడీఓ రహ్మతద్దీన్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. మనిషి మనుగడకు ఆక్సిజన్ ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటివాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రహ్మతద్దీన్ , మాజీ సర్పంచ్ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్ధన్ , పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు దండు ఆనంద్ పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

మద్దూరు: తెలంగాణలోని ప్రజాపోరాటాలకు సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజిలయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ అధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ మేరకు.. పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఆరేళ్ల పాటు అణగారిన అన్నివర్గాల ప్రజలు భూమి మీద హక్కులు రావాలని, జాగీర్దాలకు, భూస్వాములకు, నిజాం నిరంకుశ పరిపాలన వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం సాగిందని గుర్తుచేశారు. నాయకులు అశోక్, మహ్మద్ అలీ, హన్మంతు, భరత్, శ్రీను, సదానందం పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దూరు: మండలంలోని 132/33 కేవీసబ్‌స్టేషన్‌లో మరమ్మతు జరుగుతున్న నేపథ్యంలో ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని మండల విద్యుత్ ఏఈ నిరంజన్‌దాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగాదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



మక్తల్‌లో పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

మక్తల్: విశ్వకర్మ భగవాన్ జయంతిని పట్టణంలోని ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక నల్లజానమ్మ ఆలయం నుంచి శ్రీ మోనేశ్వరస్వామి ఆలయం వరకు పల్లకిసేవ ఊరేగింపుగా నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడారు.. అంతకుముందుకు స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కట్టసురేష్, బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గసభ్యుడు కొండయ్య, బ్రహ్మయ్య, సత్యనారాయణ, విశ్వనాథ్, వెంకటయ్య, సత్యనారాయణ, పోర్లవిశ్వనాథ్, మనోహర్, శ్రీనివాసులు, వెంకటేష్, నరేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మాగనూర్: భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతిని మంగళవారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రహ్మణుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కాళికదేవి ఆలయ నుంచి ఊరేగింపుగా శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం వరకు పల్లకిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడారు.. విశ్వకర్మ చేతి వృత్తులకు ఆద్యుడని, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, ఎల్లారెడ్డి, విశ్వకర్మ సంఘం నాయకులు మోనేష్, కాళప్ప, కృష్ణయ్య, విజయ్, ఈశ్వర్‌యాదవ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హరీష్‌కుమార్, రాజు, సూర్య ప్రకాష్, శ్రీనివాసులు, సత్యం, రామయ్య, రామచంద్రయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నర్వ: భగవాన్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను మంగళవారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. మండల విశ్వకర్మ సంఘం నాయకులు విశ్వకర్మ విగ్రహంతో ఊరిబయటి ఆంజనేయస్వామి ఆలయం నుంచి వేణుగోపాల స్వామి ఆలయం వరకు పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెల్డింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఆత్మకూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెల్డింగ్ కార్మికుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మున్సిపాలిటీ వెల్డింగ్ కార్మికుల సమావేశాన్ని స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుదర్శణాచారి, ఉపాధ్యక్షులుగా దబీర్, ఆంజనేయు లు, ప్రధానకార్యదర్శిగా రమేష్‌చారి, సహాయకార్యదర్శిగా శివకుమార్‌తో పాటు పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

రాజీవ్‌గాంధీ విగ్రహం తొలగించాలి



కోస్గిలో పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోస్గి: తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పిలుపు మేరకు మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పాలమూరు–తాండూర్ ప్రధాన రహదారిపై శివాజీ చౌరస్తాలో తెలంగాణ తల్లిచిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. పలువురు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, కౌన్సిలర్ జనార్ధన్‌రెడ్డి, పోషప్ప, వెంకట్‌నర్సింహులు, సాయప్ప, బెజ్జు నర్సింహ, బాల్‌రాజ్, రుద్రప్ప పాల్గొన్నారు.

మద్దూరు: రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లీ విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుకు నిరసిస్తూ బీఆర్ఎస్ పిలుపుమేరకు మండల కేంద్రాల్లో మంగళవారం తెలంగాణ తల్లీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. పార్టీల అధ్యక్షుడు గోపాల్, మధుసూదన్‌రెడ్డి, నర్సింహా, శివకుమార్, కృష్ణారెడ్డి, రాములు, జనార్ధన్, అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.



మక్తల్‌లో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మక్తల్: రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లీ విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుకు నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు పట్టణంలోని తెలంగాణ తల్లీవిగ్రహానికి పాలాభిషేకం చేశారు. నాయకులు రాజుల ఆశిరెడ్డి, చిన్నహన్మంతు, ఏల్లారెడ్డి, అన్వర్, శంకర్, పూజరి కుర్మయ్య, సోంభూసాల్, ఈశ్వర్, సాగర్, సురేస్, వెంకటేశంవర్‌రెడ్డి, పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లిచిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న నాయకులు దండు అయ్యప్ప, డా.శంకర్, సుధీర్, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, సాగర్ పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథుడు



పేటలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేటరూరల్: జిల్లా కేంద్రంలో జరుగుతున్న గణేష్ నిమజ్జన వేడుకల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని నాలుగురోడ్లపై విశేష అలంకరణలతో శోభాయాత్రకు బయలుదేరిన వినాయకుడిని ఆమె నడుచుకుంటు సందర్శించారు. ఉత్సవ కమిటీలోని చిన్నారులు ఎమ్మెల్యేకు రంగులు పూయగా వారికి మొక్కజొన్న బుట్టలను కొనిచ్చి, మహిళలతో కలిసి కోలాటం ఆడారు. అలాగే దైవభక్తిని పెంపొందించే విధంగా గణేష్ ఉత్సవాలు జరుగుతాయని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగడాకుల బాల స్వామి అన్నారు. మండలంలోని కోటకొండలో కొనసాగిని నిమజ్జన ఉత్సవాలకు హాజరై సోమవారం జిల్లా కేంద్రంలోని గణేష్ శోబా యాత్రను తిలకించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందె అనసూయ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.1.80లక్షలు పలికిన లడ్డూ వేలం



కోటకొండ గణేశ్ ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎస్పీ

మండపాల్లో లడ్డూ వేలంపాట ఎంతో పోటాపోటీగా సాగింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని పళ్ల యువసేనా లడ్డు ఏకంగా రూ.1.80లక్షలు పలికింది. అదే ప్రాంతానికి చెందిన చున్నూర్ ఎల్లప్ప కైవసం చేసుకున్నారు. అదేవిధంగా మండలంలోని సింగారంలోని బీరప్పస్వామి గుడి గణనాథుడి లడ్డు రూ.1.21లక్షలకు చేరింది.

నారాయణపేట: మండలంలోని కోటకొండలో గణేశ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కోటకొండలో పోటీపడే విధంగా నిమజ్జన మహోత్సవాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామమంతా ఎటు చూసినా ఆహ్లాదకరమైన వాతావరణం యువతి యువకుల నృత్యాలు ఉల్లాసభరితమైన వాతావరణం చాలా సంతోషాన్ని నింపాయని అభిప్రాయపడ్డారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా కోటకొండలో విశ్వహిందూ పరిషత్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో యువకులు యువకులు ప్రత్యేక కోలాటాలు నృత్యాలు చేసి అలరించారు.



మాగనూరులో..

ధన్వాడ: మండలంలోని ఆయా మండలపాల వద్ద ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను నిమజ్జనాలకు తరలించారు. అంతకుముందు లడ్డూవేలం పాట నిర్వహించారు. సాయంత్రం జరిగిన నిమజ్జన ఊరేగింపులో యువకులు నృత్యాలు చేశారు.

మాగనూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో గణపతి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. అమ్మపల్లిలో వినాయక లడ్డూ వేలం రూ. 52,100 వేలకు గ్రామానికి చెందిన లాల్‌కోట అయ్యప్ప దక్కించుకున్నారు. అనంతరం గ్రామ పెద్ద చెరువులో వినాయకుడి నిమజ్జనం చేశారు.



పేట వీహెచ్‌పీ నాయకులతో రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పి. బాలస్వామి

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

మరికల్: నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు జి.వినితమ్మను డైరెక్టర్‌గా ఎన్నుకోవడంపై సంతోషం వ్యక్తం చేస్తు పార్టీ నాయకులు శాలువాతో సన్మానం చేశారు. గొల్ల కృష్ణయ్య, వీరన్న, రాజు, రాములు, రామకృష్ణ, అంజిరెడ్డి, రాయుడు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానిస్తున్న నాయకులు

విద్యార్థులకు అభినందన

మరికల్: 34వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు మండలంలోని జెడ్పీ పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి సుశాంత్, స్వప్న పాల్గొని జట్టును మూడో స్థానం నిలిపారవని హెచ్ఎం నాగరత్నమ్మ తెలిపారు. మహబూబ్‌నగర్ జట్టు మూడో స్థానం సాధించిందని క్రీడాలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.